కర్నూలు | నంద్యాల
వార్త
30 జనవరి , 2025 గురువారం పేజీలు 4

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను.. ప్రోత్సహించండి

**స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయండిజిల్లా కలెక్టర్**

**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధిః** ఉపాధి అవకాశాలు కల్పించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద బ్యాంకులకు సిఫారసు చేసిన అర్జీలను జాప్యం చేయకుండా నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న భారీ, మధ్యతరహా పరిశ్రమల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్కిల్ కమిటీలకు కేటాయించిన



లక్ష్యాలను సాధించండిజిల్లాలో స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్ మేళాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగిన జిల్లా స్కిల్ కమిటీ సభ్యులందరూ జిల్లాలో ఉన్న పారిశ్రామిక యూనిట్ లలో ఇచ్చిన శిక్షణల గురించి అడిగి తెలుసుకున్నారు. స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలపై దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఎఫ్ఎస్ బ్రాంచ్ మేనేజర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తేమా విజయవంతంతో ఎంఎల్ఏ బుడ్డాకు కృతజ్ఞతలు

**: ఇస్తేమా కమిటి సభ్యులు, టిడిపి మైనార్టీ నాయకులు నూర్‌బేగ్**

**: ఇస్తేమా ప్రార్థనాలకు రూ.2కోట్లు నిధులు కేటాయించడం హర్షం**



**ఆత్మకూరు, జనవరి29, ప్రభాతవార్త:** ఈనెల 7,8,9 తేదిలలో ఆత్మకూరు పట్టణంలో ఇస్తేమా ప్రార్థనాలు విజయ వంతంగా ముగించడంతో ఇస్తేమా కమిటి సభ్యులు నూర్‌బేగ్, శాలుపైల్వాన్, మోటర్ షఫివుల్లాలు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి బుదవారం వేల్పానూరు గ్రామంలో ఎంఎల్ఏ నివాసంలో శాలువలు, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇస్తేమా కమిటి సభ్యులు, టిడిపి సీనియర్ మైనార్టీ నాయకులు నూర్‌బేగ్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడే ప్రజా ఆదినేత ఎంఎల ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అని కోనియడారు. ఇస్తేమా ప్రార్థనాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి ప్రత్యేకంగా రూ. 2కోట్ల నిధులను కేటాయించి మైనార్టీలకు ప్రార్థన ప్రదేశాలలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించిన ఘనత ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికే దక్కిందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన ఇస్తేమా ప్రార్థన ప్రదేశాలలో అన్నిశాఖల అధికారులతో సమన్వయంగా పనిచేపించి ఎలాంటి ఆవాంచనీయ సంఘనలు తలెత్తకుండా ఇస్తేమా ప్రార్థనాలలో అన్ని విదాలుగా సహకరించిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఇస్తేమా కమిటి సభ్యుల తరపున మరోసారి ప్రత్యేకాభినందనలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం అభివృద్దితో పాటు నిరుపేద కుటుంబాలకు అండగా ఉండి ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడే ప్రజా ఆదినేత బుడ్డా రాజశేఖరరెడ్డికి మైనార్టీలు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఇస్తేమా కమిటి సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు.. రక్షణ లేదా..!

- ఎస్ ఆర్ కాలేజీలో వరుస సంఘటనలు
- తాజా ఘటనపై నో యాక్షన్
- నిబంధనలు పాటించని కళాశాల నిర్వాహకులు
- అధికారులు కుమ్మక్కయ్యారన్న విమర్శలు



**కర్నూలు, ప్రభాతవార్త :**

**కార్పొరేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రక్షణ కరువవుతోంది... వారికి రక్షణ కల్పించడంలో సంబంధిత కళాశాలలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా... సదరు కళాశాలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు స్వార్థ ప్రయోజనాలతో చర్యలు తీసుకోవడం లేదు... కర్నూలు నగర శివారులోని ఎస్సార్ కళాశాలలో గతంలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా... బలవంతపు రాజీతో యాక్షన్ లేకుండా చేశారనే వాదన ఉంది... తాజాగా మరో విద్యార్థినిపై దాడి జరగగా.... అసలు దాడి కాదంటూ అధికారులతో చెప్పిస్తున్నారు... ఇది పూర్తిగా అధికారులు యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారని విద్యార్థి సంఘాలు బహిరంగముగా ఆరోపిస్తున్నాయి.**

కర్నూలు నగర శివారులలో ఎస్ఆర్ కళాశాలలో విద్యార్థులకు రక్షణ లేదని చెప్పవచ్చు. అక్కడ కనీస జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదు. చివరకు హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలోనే నిర్లక్ష్యమే.. అంతకు మించి విద్యార్థినిల హాస్టల్లో మగవారిని వాచ్మెన్ లుగా పెట్టుకుని రాత్రి సమయాల్లో హాస్టల్లోపల పహారా కాయిస్తున్నారు. ఇదంతా ఏమిటి అని ప్రశ్నించి అరికట్టాల్సిన అధికారులు సదరు కళాశాల పక్షాన మాట్లాడుతున్నారు. ఇంటర్మీడియట్ కళాశాలల జిల్లా పర్యవేక్షణ అధికారి అయిన ఆర్ ఐ ఓ కు అసలు రూల్స్ తెలుసా అనే అను మానాలు కూడా వస్తున్నాయి. ఇంటర్మీ డియట్ రెసిడెన్షి యల్ కళాశాలల అనుబంధంగా ఉన్న హాస్టళ్ల పర్యవేక్షణ తనకు సంబంధం లేదంటున్నాడు. కళాశాల వరకు మాత్రమే తాను చూస్తానంటాడు. మరి హాస్టల్ల పర్యవేక్షణ ఎవరికి సంబంధం అంటే వెల్ఫేర్ డిపార్ట్మెంట్కు అంటూ తప్పించుకుం టాడు. చివరకు హాస్టల్లపై ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేదనే విధంగా మాట్లాడుతున్నారు. ఇదంతా కళాశాలలో జరిగిన సంఘటనను కప్పిపుచ్చుటమేనని చెప్పవచ్చు. ఇక సంబంధిత పోలీసులు మాత్రం తమకు ఫిర్యాదు లేదంటారు. ఫిర్యాదు వస్తే కేసు కడతామంటారు. కానీ సంఘటన జరిగిన రోజు నుంచి వరుసగా మూడు రోజుల పాటు కళాశాలలో విచారణ చేస్తున్నారు. మరి ఆ విచారణలు కేసు కట్టడానికా మరి ఇంకెందుకో.. అనే అనుమానాలు వస్తున్నాయి. ఆ సంఘట నపై ఫిర్యాదు లేనప్పుడు పోలీసులు అక్కడికి ఎందుకు వెళుతున్నారు. విద్యార్థి సంఘాల ఆందోళన అయితే ఆ సమయంలో మాత్రమే వెళ్లాలి. వరుసగా మూడు రోజులపాటు ఎందుకు వెళుతు న్నారు. ముఖ్యంగా ఫిర్యాదు లేనప్పుడు ఆ దాడికి గురైన అమ్మాయి గదిలో వస్తువులు ఎందుకు పరిశీలించారు. గదిలో ఉన్న నిమ్మకాయలు మూడు రోజుల క్రితంవని ఎందుకు చెబుతున్నారు. అసలు అమ్మాయికి కత్తిగాటు కాదు.. ఏదో గీసుకుంది అని ఎందుకు పరిశీలించారు. ఇక అమ్మాయి జుట్టు తానే కత్తిరించు కుందని ఎందుకు సమర్థిస్తున్నారు. అసలు ఈ విచారణంతా ఫిర్యాదు లేకుండా ఎందుకు చేశారు. ఇందులో అసలు ఆంతర్యం ఏమిటి... అసలు ఆ సంఘటనకు సంబంధించి అనుమానాలు ఇలా ఉన్నాయి. ఎస్సార్ కళాశాల బాలికల హాస్టల్ లో బైపీసీ మొదటి సంవత్సరం చదివే విద్యార్థినిపై రెండు రోజుల క్రితం దాడి జరిగింది. రాత్రి ఆ బాలిక నిద్రించే సమయంలో బాలిక జుట్టు కత్తిరించారు. గదిలో జుట్టుతో పాటు మంత్ర పూజలు లాగా నిమ్మకాయలు ఉంచారు.

• వివరాలు 2లో

## సిఎం సహాయనిధి పేదలకు వరంలాంటిది



**వెలుగోడు, జనవరి 29, ప్రభాతవార్తః** పేద ప్రజలు వివిధ రోగాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి సిఎం సహాయనిధి ఓ వరం లాంటిందని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వేల్పనూరులో ఆయన స్వగృహంలో వివిధ రోగాలబారీనపడి చికిత్స చేయించుకున్న 50 మంది లబ్దిదారులకు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.45లక్షల చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో సిఎం సహాయ నిధి నుంచి ఎంతోమందికి లబ్దిచేకూరిందన్నారు. రాష్ట్రముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నిరుపేదల అభ్యున్నతికి ఎల్లప్పుడు కృషిచేస్తు వారికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా ఎన్నో పథకాలను రూపొందిస్తు ముందుకు సాగుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో అయా గ్రామాల తెదేపా నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎంహెచ్‌పిఎస్ అధ్యక్షులు ఫరూక్ శుబ్లీ కృషి వల్ల.. కార్యకర్తలకు గౌరవం..!




**ఆదోని, జనవరి 29, ప్రభాతవార్త** టిడిపి గెలుపు కోసం ఎంహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఫరూక్ శుబ్లీ చేసిన కృషి వల్ల మాలాంటి నాయకులు,కార్యకర్తలు,ముఖ్యంగా ముస్లిం మైనార్టీలకు గౌరవం దక్కిందని ఎంహెచ్‌పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఏమాత్రం పరిచయం లేకున్నా.. నామెడలో ఎంహెచ్‌పిఎస్ ట్యాగ్ చూసి ఓహ్..ఎలా ఉన్నారు..అని మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించడం నన్ను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. తమ పార్టీ అధ్యక్షులు టిడిపి గెలుపు కోసం చేసిన కృషి వలనే ఇది సాధ్య మైందన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతిఒక్కరిని పార్టీ గుర్తుపెట్టుకుని గౌరవించడం నారా కుటుంబం గొప్పతనమన్నారు. ఫరుఖ్ శుబ్లీ అనుచరులైనందుకు మైనార్టీలుగా మేము గర్విస్తున్నామన్నారు. అలాగే ఆదోనిని జిల్లా చేయాలని,ప్రస్తుత ఎమ్మెల్యే పార్థసారథి హయాం లో భూ అక్రమాలు,అవినీతి, అవకతవకలు ,మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి హయాంలో జరిగిన భూకబ్జాలు,అవినీతి,అక్రమాలపై సిట్ ఏర్పాటు కోసం విద్యా శాఖ మంత్రి కాబోయే ఉప ముఖ్య మంత్రి లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసం లో కలిసి విన్నవించినట్లు ఆయన తెలిపారు.

## ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారించండి..

**: మంత్రిని కలిసిన మాండ్ర, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, జనవరి 29, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును నంద్యాల తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలు కోరారు. బుధవారం విజయవాడలో మంత్రిని నిమ్మలను కలిసి నందికొట్కూరు నియోజకవర్గంలో నీటి వనరుల గురించి చర్చించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దుగా నందికొట్కూరు నియోజకవర్గం ఉండడమే కాకుండా నీటి ప్రాజెక్టులు నియోజకవర్గంలో ఉన్నా, అ నీటిని వాడుకునే హక్కు లేకపోవడంతో ఈ ప్రాంతం రైతాంగం సాగునీరు లేక అవస్థలు పడుతున్నారన్నారు. సాగు, తాగు కోసం ఈ ప్రాంతం నుంచి నీరు ఎక్కడికి తీసుకెళ్లినా, ఈ ప్రాంతం రైతాంగానికి కూడా సాగునీరు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు చేపడుతామని హామీ ఇచ్చామని, అన్నింటికంటే ముఖ్యంగా మిడుతూరు మండలానికి ఎత్తిపోతల హామీ ఇచ్చామని, ఈ హామీలు నెరవేరిస్తే నందికొట్కూరు నియోజకవర్గ రైతాంగం తెదేపాకు జీవితాంతం వెన్నంటే ఉంటారనే చర్చ వారి మధ్య జరిగినట్లు తెదేపా నాయకులు తెలిపారు.

## ఐరన్‌గల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన..



**కోసిగి, జనవరి 29, ప్రభాతవార్త** కోసిగి మండల పరిధిలోని ఐరన్‌గల్-భూంపల్లి గ్రామాలను అనుసంధానం చేసే రహదారికి సంబందించి ఉన్న రైల్వే లైన్లుతో ప్రజలు ఇబ్బందిపడకుండా కేంద్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరత్వాజా స్థల పరిశీలన చేపట్టారు.ఇందులో భాగంగా ఐరన్‌గల్ రైల్వే స్టేషన్ పరిదిలో ఉంటున్న ఈ రైల్వే ట్రాక్‌కు పక్కన ఉండే పొలాలలను సబ్ కలెక్టర్ కోసిగి తహశీల్దార్ రుద్రగౌడ్, భూ సర్వే ఇన్స్‌పెక్టర్ వేణుసూర్యలతో కలసి సబ్ కలెక్టర్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబందించిన స్థలం కోసం పొలాలలను తనిఖీచేపట్టారు.. ఈ బ్రిడ్జికి కావల్సిన స్థలం నిమిత్తం పొలాల రైతులతో చర్చించాల్సి ఉంటుందని, స్థలం కోసం పొలాల లను ఇచ్చే రైతులకుప్రభుత్వం నుండి పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు..ఈ బ్రిడ్జికి అవసరమైన స్థలంను రైల్వేశాఖకు అందించేలా చర్యలుతీసుకుంటున్నట్లు రైల్వే ఇంజనీరు ఉమాపతికి సూచించారు.. త్వరలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి బ్రిడ్జికి కావాల్సిన స్థలంను అందించేఏర్పాట్లు చేస్తామని, దీని కోసం ఉన్నతాధికారులకు నివేధికలను అందించి అక్కడి నుండి అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని తెలిపారు.. అనంతరం ఓవర్ బ్రిడ్జికి అవసరమైన స్థలంను మ్యాప్ ద్వారా పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసులు, ఆర్ఐ తిక్కాస్వామి, విఆర్‌వోలు బసవరాజు, సచివాలయాల సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## వచ్చే సంవత్సరం నాటికి చెరువులకు.. నీటిని నింపుతాం

**: నీళ్ళు నింపే కార్యక్రమానికి.. పూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల**



**ప్యాపిలి జనవరి29 ప్రభాతవార్త:** ప్యాపిలి మండలంలోని చెరువులన్నింటికి హంద్రీనీవా నీటిని వచ్చే సంవత్సరం నాటికి నింపుతామని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంగళాంపల్లె, గుడిపాడు చెరువుల వద్ద బుధవారం పూజలు చేసి నీటిని నింపే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని చెరువులకు హంద్రీనీవా నీటిని నింపారని, మిగిలిన చెరువులకు కొన్ని సమస్యల వల్ల హంద్రీనీవా నీటిని నింపలేదని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది నాటికి మిగిలిన చెరువులకు నీటిని నింపే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. చెరువులకు నీటిని నింపడం వల్ల భూగర్భ జలాలు పెరగడం, ప్రజలకు తాగునీటి కష్టాలు కూడ తీరుతాయని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మారుమూల మండలమైన ప్యాపిలి మండలంలోని చెరువులన్నింటికి నీటిని నింపి సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. గ్రామాలలో రైతులు తమ పొలాల్లో మూడు పంటలు పండించడానికి అవసరమైన సాగునీటి సౌకర్యం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. మండలంలోని చెరువులకు నీటిని నింపడానికి నిధులు కూడ మంజూరు చేశారని, పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువులకు నింపడానికి మంజూరైన నిధులను గత ప్రభుత్వం ఇతర పనులకు మళ్లించిందని ధ్వజమెత్తారు. గతంలో వైకాపా చేసిన పొరపాట్ల వల్ల ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమేనని స్పష్టం చేశారు. సమస్యలు ఉన్న చెరువులను పరిశీలించి వాటిని కూడ పూర్తి చేస్తామన్నారు. డోన్ నియోజకవర్గంలో పనులు పూర్తి కాకుండనే హడావుడిగా ప్రారంభోత్సవాలు చేశారని విమర్శించారు. మట్కా, గంజాయి, సారా విక్రయాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారు ఎవ్వరైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్టాన్ని దుర్వినియోగం చేసే వారు ఏపార్టీకి చెందిన వారైనప్పటికి కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్, ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, టి.శ్రీనివాసులు, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, అంకిరెడ్డి, వలసల రామక్రిష్ణ, ఆర్ఇ. నాగరాజు, గోల్ల రామ్మోహన్, ఖాజాపీర్, ఎస్‌కె.వలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ స్టేషన్‌లో ఆ సారులదే..పెత్తనం..!



**ఆదోని పట్టణంలోని ఒక పోలీస్‌స్టేషన్‌లో చూడడానికి పైస్థాయి అధికారులు ఉన్నా.. ఆ అధికారులు వారి పని వారు చేసుకుంటూ వారికున్న స్థాయిని తగ్గించుకోకుండ ఉన్నత స్థాయిలో మెదుగుతుంటే.. ఆ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న కానిస్టేబుళ్లు కొందరు మాత్రం మామూళ్ల వసూలుకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఏదైనా సమస్యతో ఆ స్టేషన్‌కి వెళితే తప్పకుండ వారికి ముడుపు చెల్లించాల్సిందే అనే రూల్ వారు పాటిస్తున్నట్లు తెలుస్తుంది. చిన్న పంచాయతీ అయితే రూ.5 నుండి రూ.10వేలు పెద్ద పంచాయతీలు అయితే లక్షల్లో కూడా వసూలు చేసిన ఘనత ఆ కానిస్టేబుల్‌కి ఉందనే ఆరోపణలు ప్రజల నుండి గట్టిగా వినపడుతున్నాయి.**

**ఆదోని అర్బన్, ప్రభాతవార్త :**

**- సమస్య అని పోలీస్ స్టేషన్‌కి వస్తే ఆ సారులకు.. ముడుపులు చెల్లించాల్సిందే..!**

ఇటీవల వారు పనిచేస్తున్న స్టేషన్ పరిధిలో ఉన్న ఒక పెట్రోల్ బంకులో ఒక పిల్లవాడు వేరే వాళ్ల క్రెడిట్ కార్డు వారికి తెలియకుండ పెట్రోల్ బంకులో దాదాపుగా రూ.1లక్ష96వేలు కొంచెం కొంచెంగా కార్డు ఉపయోగించి అమౌంట్ తీసుకున్నాడు. ఇందుకు సంబంధించిన బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో క్రెడిట్ కార్డు వాడిన వ్యక్తిపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఇదే విషయమై బాధితులు ఆ పెట్రోల్ బంక్ ఓనర్ దగ్గరికి వెళ్లి ఇది ఎలా జరిగింది..?ఎందుకు అంత అమౌంట్ ఇచ్చారని విచారించగా అక్కడ పనిచేస్తున్న కొంతమంది కొంత డబ్బు తీసుకొని ఇలా చేశారని నిర్ధారించుకున్న తర్వాత పెట్రోల్ బంకు యజమాని,బాధితులు ఇద్దరు మాట్లాడుకుని ఒక కొలిక్కి రాగా సమస్య పరిష్కారం అయ్యింది. అయితే పోలీస్‌స్టేషన్‌లో మా సమస్య పరిష్కారమైందని తెలియజేయగా అయితే సరేనని కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తిని పంపించి క్రెడిట్ కార్డు ఉపయోగించి వ్యక్తిని అక్కడ ఉంచుకొని నీబైక్,నీఫోన్ నీకు కావాలంటే కొంత డబ్బు ఇవ్వాలని లేనిపక్షంలో బైక్ రాదు..ఫోన్ రాదు..అని బెదిరించడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో తనతో డబ్బు లేవని బ్రతిమాలిన కుదరదు నీ ఫోను ఎక్కడైనా తాకట్టు పెట్టైనా రూ.10వేలు తెచ్చి ఇవ్వాలని హుకుం జారీ చేసి మరీ డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇదేకాకుండ గత రెండ్రోజుల క్రితం ఒక బైక్ దొంగతనం జరిగిందని ఒక వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ చేశాడు. అయితే మరుసటిరోజు ఆ బైక్ దొరకడంతో ఆ వ్యక్తి బైక్ దొరికిందని పోలీస్‌స్టేషన్‌లో వెళ్లి తెలుపగా అయితే బండి దొరికింది కదా రూ.5వేలు తెచ్చి ఇవ్వాలని ఆ వ్యక్తిని మరీ వెంటపడి డబ్బులు వసూలు చేసినట్లు పెద్దఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్ అంటే ఒక ఫ్రెండ్లీ నేచర్‌తో వచ్చిన బాధితులను నవ్వుతూ పలకరించి వారి సమస్యలు తెలుసుకుని అవి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉండి నీతి,నిజాయితీలతో పని చేస ప్రాణాలు సైతం లెక్కచేయని ఎంతోమంది గొప్ప అధికారులు పనిచేస్తున్న పోలీస్ వ్యవస్థలో ఇలాంటి ఇద్దరి,ముగ్గురి వలన మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి వారిపై తక్షణమే పైస్థాయి అధికారులు చర్యలు తీసుకుని వ్యవస్థ చెడిపోకుండ కాపాడుకునే బాధ్యత పైస్థాయి అధికారులపై ఉందని పురప్రజలు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## నంద్యాలలో రెచ్చి పోతున్న దారి దోపిడీ దొంగలు..!

**: ప్రేమ జంటను చితక బాదిన దారి దోపిడీ దొంగలు**

**: మొన్న శాంతిరామ్ అసుపత్రి వద్ద.. నేడు నగర శివారు వెంచరల వద్ద**

**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలో నానాటికి దారి దోపిడీ దొంగలు రెచ్చిపోతు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. మొన్న శాంతిరామ్ అసుపత్రి బార్యభర్తపై దాడి చేసి అది మరువక ముందే మంగళవారము రాత్రి నగర శివారుల్లో వెంచర్ల వద్ద ప్రేమ జంటపై దాడి చేసి మరోమారు పోలీసులకు సవాల్ విసిరారు. వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా కేంద్రములో గత 10 రోజుల క్రితం పాణ్యం మండలం శాంతి రామ్ అసుపత్రి వద్ద ఇద్దరు బార్య భర్తలు మోటారు బైకుపై వెళ్లుతుండగా అపి వారిని చితక బాది వారి వద్ద నున్న బంగారు ఇతర వస్తువునలు అపహరించారు. ఈ సంఘటన మరువకముందే మంగళవారము రాత్రి ఒక ప్రేమ జంట నగర శివారులో కారులో కూర్చుని తమ కార్యక్రమాలు చేసుకుంటుండగా దారి దోపిడీ దొంగలు హల్ చెల్ చేస్తు కారుఅందాలు పగులగొట్టి పురుషుని తీవ్రంగా గాయపరచారు. అనంతరము యువతి వద్ద ఉన్న బంగారు గొలుసును డబ్బులను లాగుకునపి వెళ్లారు. అనంతరము గాయాలతో అసుపత్రి వద్దకు చేరుకుని చికిత్స చేయించుకున్నారు. దీనితో నంద్యాలజిల్లా దారి దోపిడీలు వరుసగా జరుగుతున్నాయని చెప్పారు.

## నేడు నగర పాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు మున్సిపల్, జనవరి 29, ప్రభాతవార్తః** కర్నూలు నగర పాలక సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు తెలిపారు.స్థానిక ఎస్బిఐ కాలనీలోని కౌన్సిల్ హాల్‌లో ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అనంతరం 12 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించి 9 అజెండాలపై పాలకవర్గ సభ్యులు చర్చించనున్నారని కమిషనర్ వెల్లడించారు. నగర మేయర్ బి వై రామయ్య అధ్యక్షత జరగనున్న ఈసమావేశానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు హాజరవుతారని తెలిపారు.

# విద్యార్థులకు రక్షణ లేదా..

(మొదటి పేజీ తరువాయి ) :

చేతిపై చిన్న గాటు పెట్టారు. మొదట ఇది క్షుద్ర పూజలు అన్నారు. తర్వాత కళాశాల యాజమాన్యం క్షుద్ర పూజలు కాదు. కేవలం విద్యార్థుల మధ్యలో పోటీ మాత్రమే అని ఒక లెటర్ ను చూపించారు. ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే చంపేస్తామంటూ ఆ లెటర్లో రాశారు. తరువాత అసలు దాడి జరగలేదని బుకాయిస్తున్నారు. ఈ కేసు విషయంలో సదరు విద్యార్థిని చేతి గాయానికి అసుపత్రిలో చికిత్స చేయించారు. ఆ గాయానికి కచ్చితంగా మెడికో లీగల్ కేసుగా వైద్యులు చికిత్స అందించాల్సి ఉంటుంది. ఈ కేసులో ప్రాథమికంగా జరగాల్సిన ఎంఎల్సి నమోదు జరగలేదా... ఆ విషయాన్ని ఎందుకు మేనేజ్ చేశారు. అందులో చికిత్స అందించిన ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాల్సిందే. తర్వాత విషయం బయటకు రాకుండా తల్లిదండ్రులను పిలిపించి అమ్మాయిని ఇంటికి పంపించారు. మొదట తల్లిదండ్రులు క్షుద్ర పూజలు అంటూ ఆందోళన చేశారు. తర్వాత తమ కుమార్తెను తీసుకొని వారి యొక్క స్వగ్రామానికి వెళ్ళిపోయారు. మరి ఇక్కడ కళాశాలపై ఫిర్యాదు చేయకుండా రాజీ అయ్యారని తెలుస్తోంది. మరి ఆ రాజీ బలవంతపు రాజీనా. ఈ రాజీ చేయడంలో పోలీసుల పాత్ర ఎంత. అనే అనుమానాలు తలెత్తుతున్నాయి ఈ సంఘటన అర్ధరాత్రి విద్యార్థిని నిద్రించే గదిలోకి వెళ్లి జుట్టు కత్తిరించి గాయంచేశారు. ఆ పరిస్థితులలో అదే విద్యార్థినిపై లైంగిక దాడి గాని, హత్యాయత్నం గాని జరిగి ఉంటే అనే భయం ఇతర విద్యార్థులలో కనిపిస్తోంది. ఎలాంటి దాడి జరిగిన అక్కడ సెక్యూరిటీ లేదు. యాజమాన్య నిర్లక్ష్యం అనేది. స్పష్టంగా తెలిసిపోతుంది. అంతమంది అమ్మాయిలకు మహిళా వాచ్మెన్ లను ఏర్పాటు చేయాలని విషయం తెలియదా. అన్నింటిని మించి హాస్టల్లోకి ఎవరు వస్తున్నారు. ఏం జరుగుతుంది అనే విషయాలు బయటకు రాకూడదనే ఉద్దేశంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదా.. అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. సదరు కళాశాలలో జరిగిన సంఘటనపై ఇన్ని అనుమానాలు ఉంటే సంబంధిత ఆర్ఐఓ ఆ కళాశాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు జరిగిన దాడి సంఘటన మాత్రమే కాదు. గతంలో విద్యార్థి అక్కడ ఆత్మహత్య చేసుకున్న ఘటనలోను ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వానికి సిఫార్సు కూడా చేయలేదు. సంబంధిత పోలీస్ స్టేషన్లో కళాశాలకు మంచి సపోర్ట్ ఉందని చెప్పవచ్చు. గతంలో విద్యార్థి ఆత్మహత్య కేసులో తల్లిదండ్రులు కేసు పెట్టారు. ఆ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ ఆ కేసులో అరెస్టులు అంతంత మాత్రమే. చివరకు బలవంతపు రాజీ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. తాజాగా విద్యార్థినిపై జరిగిన దాడి విషయంలోనూ పోలీసులకు ప్రాథమికంగా ఫిర్యాదు ఉందా... సమాచారం ఉందా... అనేది తెలియాల్సి ఉంది ఫిర్యాదు లేకుండా పోలీసులు హాస్టల్ కు ఎందుకు వచ్చారు... దాడి జరిగిన గదిలో వస్తువులను ఎందుకు పరిశీలించారు.. వివరాలు ఎందుకు సేకరించారు.. ఏది ఏమైనా ఈ కళాశాలలో ఈ మధ్యకాలంలో ఒక సూసైడ్, ఒక దాడి సంఘటన జరిగాయి. ఇదే విధంగా అధికారులు ఆ కళాశాలపై చర్యలు తీసుకోకుండా ఉంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతాయని చెప్పనవసరం లేదు. ఆ విషయంలో అధికారుల పనితీరును ఉన్నతాధికారులు సునిశితంగా పరిశీలించి తగిన చర్యలతో విద్యార్థులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

# శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి29, ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచ బడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఈవోఆర్‌డిపై మండిపడ్డ సబ్ కలెక్టర్..

:-పరిసరాల స్వచ్ఛతపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈవోపిఆర్‌డి..

:-శనివారం లోగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ చుట్టు ఉన్న చెత్త తొలగించాలని ఆదేశాలు..



**కోసిగి, జనవరి 29, ప్రభాతవార్త:** కోసిగిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో నెలకున్న అపరిశుభ్రత తొలగింపుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈవో పిఆర్అండ్ఆర్‌డి రశీద్‌పై ఆదోనిసబ్ కలెక్టర్ మండిపడ్డారు. శనివారంలోపు ఈ అపరిశుభ్రతను తొలగించకకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం ఆదోనిసబ్ కలెక్టర్ భరద్వాజ్ మౌర్య కోసిగిలోని సమీకృత వసత గృహంను అకస్మికంగా పరిశీలించారు.. అంతేకాక చుట్టు ఉన్న పరిసరాలను కూడాపరిశీలించగా అక్కడ చెత్త చెదారం పేరుకుని పోయి కంపు కొడుతుండడంతో ఈవోపిఆర్ఆర్‌డి రశీద్‌ను నిలదీసారు.. ఇందుకు ఇవోపిఆర్ఆర్‌డిసరైన సమాధానం చెప్పలేక పోయారు.. ఈ ప్రాంగణంలోనే మూడు అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయని, అలాగే ప్రాథమిక పాఠశాల కూడాఉండడంతో చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని దీంతో పిల్లలకు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు.. ఇంత వరకు ఏమిచేసారని ఈవోపిఆర్‌డిని అడిగార..పనులు చేయిస్తానని చెప్పడంతో సెల్‌ఫోన్‌ను చూడడం జరిగింది..దీంతో సబ్ కలెక్టర్ చెప్తుతుంటే సెల్‌ఫోన్ఎలా చూస్తావని ఆగ్రహం వ్యక్తం చేసారు..విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని చర్యలు ఉంటాయని హెచ్చరించారు.. శనివారంనాటికి ఈ చెత్తా చెదారం అంతా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం పట్ల అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదనా న్నరు..పరిశుభ్రత పనులను పర్యవేక్షించాలని తహశీల్దార్ రుద్రగౌడ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రుద్రగౌడ్, సర్వే ఇన్స్‌పెక్టర్ వేణుసూర్య, విఆర్‌వోలు బసవరాజు, మారెన్న, రామాంజి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

**రీ సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్:-**

రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన కోసిగి మండలంలోని చింతకుంట గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను ఆదోని సబ్ కలెక్టర్ భరత్వాజ్ పరిశీలించారు.. మంగళవారం కోసిగి తహశీల్దార్ రుద్రగౌడ్, ఆదోని సర్వే ఇన్స్‌పెక్టర్ వేణుసూర్యతో కలసి సబ్ కలెక్టర్ చింతకుంట గ్రామ పొలాల్లో తిరిగి జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు..

# గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**గడివేముల, జనవరి29, ప్రభాతవార్త;** శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ఇండోర్ గేమ్స్ చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరావు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతి తరగతి నుంచి చాలామంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా 4వ తరగతి, 5వ తరగతి వారికి సబ్ జూనియర్ లెవెల్, జూనియర్ లెవెల్, ఆరవ తరగతి, ఏడవ తరగతి, సీనియర్ లెవెల్ 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 7, 8వ తేదీల్లో క్యారమ్స్,చెస్ పోటీలను నిర్వహించారు. సబ్ జూనియర్స్ 4వ, 5వ తరగతి విద్యార్థులు ఎం.వెంకటసంతోష్, డి.అబ్దుల్ రహమాన్, కుశ్వితరెడ్డి ప్రథమ బహుమతి పొందగా, వై.గంగాధర్, ఎస్.జాస్మిన్, బి.ఎస్.సాఫిర్‌బాషా ద్వితీయ బహుమతి పొందారన్నారు. జూనియర్స్6, 7వ తరగతిలో.బి.పూర్ణతేజి, ఎం.అక్బర్‌లు ప్రథమ బహుమతి గెలుపొందగా, బి.గీతిక, కె.పవన్‌తేజలు ద్వితీయ బహుమతి పొందారన్నారు. సీనియర్స్ 8వ తరగతి మరియు 9వ తరగతిలో బి.లింగ హిమజ, బి.నాగసందీప్ ప్రథమ బహుమతి, ఎస్.నజ్రీన్, బి.సుధీర్‌లు ద్వితీయ బహుమతి పొందారన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరావు, పాఠశాల ఏఓ ఎం.బి.ఎన్. రాఘవేంద్రరావు చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచారం హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించండి

– ఏఓ హేమసుందర్‌రెడ్డి



**గడివేముల, జనవరి29, ప్రభాతవార్త;** సమాచారం హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందిని ఏఓ హేమసుందర్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పెసరవాయి గ్రామంలో సమాచార హక్కు చట్టం-2005పైన గ్రామంలోని రైతులకు అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారుల నుంచి రావాల్సిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో పొందవచ్చన్నారు. అలాగే ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా ఏపీ మార్కెట్ నంద్యాల వారు కందులు కొనుగోలు మద్దతు ధర రూ.7550కి చేపడుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా కందిని సాగుచేసిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈనెల 31వ తేదీ చివరి తేదీ అని చెప్పారు.

# కనకాద్రిపల్లెలో పేకాటరాయుళ్ల అరెస్ట్

**కొలిమిగుండ్ల, జనవరి29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో పేకాటడుతున్నారన్న సమాచారం మేరకు దాడిచేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు బుధవారం తెలిపారు. గ్రామంలోని పెద్ద వెంకటరెడ్డి పాలిష్ ఫ్యాక్టరీ వద్ద పేకాటడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.4200లు స్వాధీనం చేసుకుని ముగ్గురి పై కేసు నమోదుచేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

# వార్తకు స్పందన

- హాస్టల్‌కు అందిన డైట్ చార్జీలు
- ప్రభాతవార్తకు ధన్యవాదాలు తెలిపిన వార్డెన్, విద్యార్థులు



**ఆలూరు రూరల్, జనవరి29, ప్రభాతవార్త:** హాస్టల్‌కు అందని డైట్ చార్జీలు, అప్పులు చేసి నెట్టుకొస్తున్న వార్డెన్లు, కాస్మొటిక్ చార్జీలది అదే తీరు అన్న శీర్షికన ప్రభాతవార్తలో గత నెల క్రితం వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. దీని పై స్పందించిన జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి తులసిదేవి, జిల్లా సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బాబులు స్పందిస్తూ ఇంట్రిగేటెడ్ వెల్ఫేర్ హాస్టల్ కాంప్లెక్స్ మరియు బాలుర వసతి గృహం విద్యార్థులకు గత నాలుగు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న డైట్ చార్జీల నిధుల విడుదల, జులై నుండి నవంబర్ వరకు విద్యార్థుల కాస్మొటిక్ బిల్లులతోపాటు హాస్టల్‌లో మైనర్ రిపేర్ల కొరకు రూ.18లక్షలు నిధులు మంజూరు అయ్యాయని వార్డెన్ మహమ్మద్ బాషా తెలిపారు. అలాగే ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వార్త విలేకరికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు వార్డెన్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలు ప్రశాంత జీవనం గడపాలి - ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్

**కొలిమిగుండ్ల, జనవరి29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆళ్లగడ్డ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా కొలిమిగుండ్లకు వచ్చిన సందర్భంగా కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్ మాట్లాడుతూ కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించినట్లు మరియు క్లైయిమ్‌లకు సంబంధించిన కేసులను పరిశీలించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు భూ సమస్యలు ఏర్పడితే తగాదాలు పడకుండా వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి మీ సమస్యను పోలీసుల దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. చిన్న చిన్న విషయాలకు గొడవలకు పోయి సమస్యలను జఠిలం చేసుకోవద్దని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఓటీపీ చెప్పి మోసపోవద్దని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరాగాళ్ల చేతిలో ఓడిపోతే మోసపోయిన వెంటనే 1903కి కాల్ చేసి తెలియజేయాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లోని ప్రజలను పిలిచి కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలు ప్రశాంత జీవనం గడపాలన్నదే తమ ధ్యేయమన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఉన్న పార్క్, ఇండోర్‌స్టేడియాన్ని పరిశీలించి సీఐ రమేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పార్క్‌లో మొక్కలు పెంచడానికి చర్యలు చేపట్టాలని సీఐ రమేష్‌బాబుకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్‌బాబు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా కమిటీ, అనుబంధ కమిటీల్లో పలువురికి చోటు

– పార్టీ అధినేతకు, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎస్.గోపాల్‌రెడ్డి

**ఆదోనిలీగల్, జనవరి29, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా కమిటీలో, అనుబంధ కమిటీలలో అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఎస్.గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదోని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి వై.సాయిప్రసాద్‌రెడ్డి సిఫార్సుల మేరకు ఈ నియామకాలు జరిగాయన్నారు. కర్నూలు జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా హెచ్.చంద్రకాంత్‌రెడ్డి, అధికార ప్రతినిధిగా మాజీ మున్సిపల్ చైర్మన్ టి.దేవదాసును నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా కమిటీ కార్యదర్శులుగా రామలింగేశ్వరయాదవ్, సునార్‌అబ్దుల్‌ఖాదర్, వై.పి.తాయన్న, గిరిరాజు, అనుబంధ సంఘాల అధ్యక్షులుగా జిల్లా సాంస్కృతిక విభాగానికి ఎస్.గోపాల్‌రెడ్డి, మున్సిపల్ విభాగానికి అధ్యక్షులుగా నాగరాజులను ఎన్నిక చేసి కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ కీలక బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మాకు సముచిత స్థానం కల్పించి భవిష్యత్‌లో పార్టీ కోసం, తిరిగి పార్టీని అధికారంలోకి రావడానికి, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలపించుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు.

# బాలల రక్షణ, సంక్షేమం కమిటీ సమావేశం

– బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపు

– సమావేశంలో పలు అంశాలను తీర్మానించిన సభ్యులు




**ఆదోనిటౌన్, జనవరి29, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డులో బాల్యవివాహాల నిర్మూలన, బాలికల సంరక్షణ కోసం 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అధ్యక్షతన సచివాలయ మిళా వెల్ఫేర్ సెక్రటరీ పవిత్ర ఆధ్వర్యంలో మొదటి సమావేశం ఏర్పాటు చేశరు. వార్డులో చిన్న వయస్సులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం, ఆడ పిల్లలను బడికి పంకుండా కూలీ పనులకు పంపించడం చాలా ఎక్కువగా ఉన్న విషయాలపై బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత నాగరిక ప్రపంచంలో బాలికలు తమ జీవితాన్ని వారి పిల్లల జీవితాలను తీర్చిదిద్దుకోవడానికి చదువు యొక్క అవసరాన్ని తెలియజేయడమే కాకుండా చిన్న వయస్సులో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం వల్ల వచ్చే వివాహానంతరం సంసారం, సంతానం వల్ల కలిగే ఇబ్బందులు తదితర విషయాలపై ప్రతి 15 రోజులకు ఒక తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని మొదటి సమావేశంలో తీర్మానించినట్లు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా వార్డులో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండడం వల్ల ఆడపిల్లలు తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల పదమూడు, పదనాలుగు సంవత్సరాల్లో పెళ్లిళ్లు చేస్తున్నారన్నారు. దీంతో ఆడపిల్లల చిన్న వయసులోనే గర్భధారణ జరగడం, తద్వారా ప్రసవ సమయంలో చాలామంది రక్తహీనత వల్ల ఇబ్బందులు ఎదుర్కోవడమేకాకుండా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించి బాల్యవివాహాలను నిర్మూలించాలన్నారు. ఇందుకు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు.

# రవాణాశాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్యశిబిరం




**కర్నూలు హాస్పిటల్, జనవరి 29, ప్రభాతవార్త:** నగరంలోని జిల్లా గ్రంధాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్ శాంతకుమారి అదేశాల మేరకు ఆర్టీవో భరత్‌చావన్ పర్యవేక్షణలో ట్రాన్‌పోర్టు ఇన్‌స్పెక్టర్లు కే రవీంద్రకుమార్, ఎస్‌నాగరాజు నాయక్, సుదాకర్‌రెడ్డి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల ఆద్వర్యంలో డ్రైవర్లకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మదర్‌థెరిసా ఇంటిగ్రేట్ నేషనల్ డెవలప్‌మెంట్ సొసైటి సంస్థ మరియు మైండ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ కేజి గంగాధర్‌రెడ్డి, మదర్‌థెరిసా సొసైటి సంస్థ ప్రసిడెంట్ ఎల్ దౌమని, మెడికవర్ ఆసుపత్రి, శాంతిరామ్ కంటి ఆసుపత్రి, రోజా స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్ వారిచే ఈవైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో బిపీ, షుగర్, ఈసిజి, కంటి, చెవి మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్ శాంతకుమారి మాట్లాడుతూ జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15వరకు జరిగేరోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈ రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. డ్రైవర్లు తమ యొక్క ఆరోగ్యస్థితిగతులను దృష్టిలో వుంచుకొని బీపీ, షుగర్, కంటి పరీక్షలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచుకోవాలన్నారు. ఆర్టీవో భరత్‌చవాన్ మాట్లాడుతూ డ్రైవర్లకు వైద్యపరీక్షలు తప్పనిసరి అని ఆరు నెలలకు కండిషన్ బట్టి ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్‌లు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు లైసెన్సు కలిగి ఉండి మోటార్ వెహికల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రవీంద్రకుమార్, నాగరాజనాయక్, సుధాకర్‌రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌లు బాబు కిశోర్, గణేష్‌బాబు, డా.జైన్, డా.అబ్దుల్ రహిం, డా.అహమ్మద్ డా.కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

# యల్లాల దేవస్థాన బహిరంగ వేలాలు



**చాగలమర్రి, జనవరి 29, ప్రభాతవార్త:** మండలంలోని మల్లెవేముల గ్రామంలో ఉన్న యల్లాల గ్రామానికి చెందిన శ్రీ చెన్నకేశవ, శ్రీ సంజీవరాయ, శ్రీభీమలింగేశ్వరస్వామి దేవస్థానాల భూముల వేలం పాటలు బుధవారం ఆలయ నిర్వాహణ అధికారి కెవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ వేలం కాలపరిమితి ఒక సంవత్సరం పాటు ఉంటుందన్నారు. వేలం ద్వారా టెంకాయ అంగళ్లకు రూ.5.30 లక్షలు, తలనీలాలకు రూ.9.55 లక్షలు, పూజా సామాగ్రికి రూ.2.25 లక్షలు, కొబ్బరి చిప్పలకు రూ.40 వేలు, నిల్వ ఉంచిన తలనీలాలకు రూ.3,800 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి ఏ కిరణ్‌కుమార్‌రెడ్డి, జివిఎల్ నారాయణరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



**కొత్తపల్లె, జనవరి 29, ప్రభాతవార్త:** ఎరువుల దుకాణదారులు రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి కె మహేష్ దుకాణదారులను హెచ్చరించారు. వారు బుధవారం మనగ్రోమోర్ సెంటర్‌ను అకస్మిక తనిఖీలోభాగంగా పలు రిజిష్టర్‌లను తనిఖీచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు. అమ్మకాలు జరిపిన ఎరువులకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో డిబిటి నమోదుచేయాలన్నారు. నిర్ణయించిన ధరలకన్నా అధిక ధరలకు విక్రయించరాదన్నారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిష్టర్‌లను ప్రతిరోజు అప్‌డేట్‌చేసుకోవాలన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



**కొత్తపల్లె, జనవరి 29, ప్రభాతవార్త:** రోజు వారి ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడిఓ మేరీ ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కచ్చితంగా ఉపాధి హామి పథకం ద్వారా పనులు కల్పించాలని రోజువారి టార్గెట్‌ను ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ అధిగమించాలన్నారు. కూలీలు కూడ పనులు కొలతల ప్రకారం చేయువిధంగా చూసుకోవాలన్నారు. ఫారం ఫండ్స్ ఎస్టిమేషన్, సోక్‌ఫిట్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. మండలాలనికి 550 సోక్‌ఫిట్లు మంజూరు అయ్యాయని వాటిని వెంటనే ప్రజలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనిప్రదేశాన్ని తరచు తనిఖీలు చేయాలన్నారు. అడిగిన ప్రతిఒక్కరికి పనులు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి ఏపిఓ హరికృష్ణ, సీసీ శ్రీనివాసులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అండగా ఉంటారు



**ఆదోని, జనవరి 29, ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పార్థసారథి అండగా ఉంటారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయకృష్ణ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పార్థసారథి ఆదేశాల మేరకు పట్టణంలోని జలగరవీధిలో సిలిండర్ పేలి దగ్ధమైన గుడిసెలను బిజెపి నాయకులు సందర్శించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పార్థసారథి సూచన మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు తెలిపారు. అలాగే వారికి అత్యవసరమైన నిత్యావసర సరుకులను అందించామన్నారు. తహశీల్దార్‌తో చరవాణి ద్వారా మాట్లాడి బాధిత కుటుంబాలకు వీలైనంత త్వరగా నష్టపరిహారం లేదా ఎమర్జెన్సీ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే పార్థసారథి బాధిత కుటుంబాలకు వీలైనంత మేరకు మేలు జరిగే విధంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నార్త్ అధ్యక్షులు మహదేవ్, బిజెపి నాయకులు రమాకాంత్, శ్రీనివాసాచారి, వాల్మీకి సాయిప్రసాద్, వీరేష్, మధు, అంజయ్, శ్రీకాంత్, కాశీ, రాము, మణికంఠ, రత్నబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఉమాపతినాయుడు



**ఆదోని, జనవరి 29, ప్రభాతవార్త:** పట్టణంలోని జల్లర్‌గేరిలో మొన్న జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గుడిసెలు కాలిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు బుధవారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున రెండు కుటుంబాలకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడుతో మాట్లాడి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. కాలిపోయిన గుడిసెలో కాలిపోయిన గుడిసెలోని కుటుంబ సభ్యులు వారి ఇంట్లో పెళ్లి ఉందని చెప్పడం జరిగింది ఇందుకు స్పందించిన ఉమాపతినాయుడు పెళ్లి కుదిరిన వెంటనే తనకు తెలియజేస్తే తనవంతు సహకారం అందిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మారుతిరావు, టౌన్ సెక్రటరీ సాకర ఈరన్న, బిణిగేరి తిమ్మప్ప, వార్డు ఇంచార్జ, మాజీ కౌన్సిలర్ సాకరె లక్ష్మణ్, దత్త రఘునాథ్, పొందే రాజ్‌కుమార్, అశోక్, జాల్గార గిరి రవి, తెదేపా నాయకులు రంగస్వామి నాయుడు, రామస్వామి, రంగన్న, అప్సర్‌భాష, మాభాష, సుబ్బు, జగదీష్, గిడ్డయ్య, శివ, వీరేంద్ర పాల్గొన్నారు.

# సచివాలయ సందర్శన



**ఉయ్యాలవాడ, జనవరి 29, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండల పరిధిలోని అల్లూరు గ్రామ సచివాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన అధార్ సచివాలయాన్ని ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రజలు ఎలాంటి బాధలు లేక సంతోషంగా ఉన్నారన్నారు. అధార్ అనేది మానవుని జీవితంలో ఒక ముఖ్యమైంది ప్రభుత్వ పథకాలు, పిల్లల చదువులకు అధార్‌తోనే అనుసంధానం అయిన అధార్ కోసం ఎక్కడకి వెళ్లాల్సిన పనిలేదన్నారు. కొత్త అధార్‌లు 12, అధార్‌లో అనుసంధానం అయిన 93, మొత్తం 105 అధార్‌లు నమోదు అయినట్లు ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ దస్తగిరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యం

–రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రజలకు సేవ అందించడంలో యువత స్ఫూర్తిదాయకంగా నిలవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫూరూక్ పిలుపు నిచ్చారు. గత ఏడాది చోటు చేసుకున్న బడమేరు వరద భీభత్సవంలో అతాలకుతలమైన విజయవాడలో ప్రజలకు రాత్రి పగలు సేవాస్ఫూర్తితో సేవలు అందించిన 427 మందియువతకు మంత్రి ఫరూక్ ప్రశంస పత్రాలు అందజేశారు. బుడమేరుముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సత్వరమే అండగా నిలిచేందుకు తాను ఇచ్చిన పిలుపుతో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లి అధ్వర్యంలో సమితి బృంద సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడ సమాజాభివృద్ధిలో ప్రజా సంక్షేమం కోసం యువత తనవంతు కృషిచేయాలని మంత్రి సూచించారు. బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో సేవలందించిన 427 మంది స్కౌట్ జమీయాత్ యూత్ సభ్యులను అభినందించారు.

# జాతీయ క్రీడలకు పుట్టినిల్లుగా ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్

-ఈనెల 31న ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ రాక
-శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో క్రీడలుఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటల్,షటిల్ క్రీడాకారులకు అవకాశం
-ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్‌మున్నా





**ఆత్మకూరు,జనవరి29,ప్రభాతవార్త:** నల్లమల ప్రాంతంలో మారుమూల గ్రామాల నుంచి జాతీయ స్థాయిలో క్రీడలకు అన్ని విధాలుగా సహాయ సహ కరాలు అందించి చదువుతో పాటు విద్యా దశ నుంచే ఉన్నత స్థాయి క్రీడలో రాణించాలనే లక్ష్యంతో ఆత్మకూరు పట్టణంలో జాతీయ క్రీడలకు పుట్టినిల్లుగా ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ నిలిచిందని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈనెల 31వతేదిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ అనిమిని రవినాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్య అతిధులుగా హాజంవుతున్నారని బుదవారం విలే కరులతో ప్రత్యేకించి మాట్లాడారు నియోజకవర్గ క్రీడల కోసం ఏర్పాటు చేసిన ఆత్మకూరు ఎన్‌టిఆర్ కేవికే. స్టేడియం రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సందర్భంగా ఈ కార్య క్రమానికి క్రీడా సాధికారిక చైర్మన్ రవినాయుడు సందర్శన చేయడం జరుగుతుందని వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో స్టేడియం పట్టించుకునే నాదుడే కరవైయ్యారని గుర్తు చేశారు. క్రీడాకారులకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని మౌలిక సదుపాయాలు కల్పించడం హర్శింపదగ విషయమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక కేవికే.స్టేడియంను స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ సోదరుడు జూనైద్‌బాష తీసుకోని స్టేడియంను విద్యుత్ దీపాలతో అన్ని విదాలుగా క్రీడాకారులకు మౌళిక సదుపాయాలు కల్పించారు. స్టేడియంలో ఫ్లడ్‌లైట్లు రాత్రి సయమంలో పదిగంటల వరకు వాకింగ్ చేసే విదంగా క్రీడాకారులకు అన్ని వసతులు ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడం స్టేడియం అభివృద్దికి కృషి చేసిన ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, క్రీడాకారులకు, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 31న అనివిని రవినాయుడు రాకతో క్రీడాకారులకు మరింత ఉత్సహం రాబోతుందని వివరించారు.

# బిసి సంఘం జిల్లా అధ్యక్షుడుపై దాడి చేయడం సరైందికాదు

కురుమూర్తిపై దాడిచేసిన వ్యక్తులను పోలీసులు తక్షణమే అరెస్టు చేయలి
ఆత్మకూరు పట్టణంలో బిసి సంక్షేమ సంఘం నాయకుల సమావేశం



**ఆత్మకూరు,జనవరి29,ప్రభాతవార్త:** బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తిపై దాడి చేసిన వ్యక్తులను పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, శ్రీశైలం నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు డబ్బి వెంకటస్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామియాదవ్‌లు డిమాండ్ చేశారు. బుదవారం పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణానికి చెందిన జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తిపై దాడి చేయడం సరైంది కాదన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కురుమూర్తిపై వ్యక్తిగత కారణాలతో దాడి చేయడం ఎంత వరకు సరైందని ధ్వజమెత్తారు. ఏదైన సమస్యలు ఉంటే చట్టం ద్వారా పరిష్కరించుకోవాలే తప్పా ఇలా దాడులు చేస్తే ఎంత వరకు న్యాయం జరుగుతుందని ధ్వజమెత్తారు. కురుమూర్తిపై దాడి చేసిన వ్యక్తులు దుర్మార్గపు చర్యలకు పాల్పడ్డారని వివరించారు. కురుమూర్తిని దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయకపోతే బిసి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళనలు చేపట్టేందుకు సిద్దమవుతామని ఘాట్‌గా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు వీరన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, గోగుల తిమ్మయ్య, డీలర్ రమణ, పెద్దన్న, లక్ష్మణసింగ్, పెద్దనాగన్న, పవన్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# పాడిపరిశ్రమ పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



**చాగలమర్రి, జనవరి 29, ప్రభాతవార్తః** పాడిపరిశ్రమను పెంచి ఆదాయ వనరులు సమకూర్చడమే ప్రభుత్వ ముందున్న లక్ష్యమని ఆళ్లగడ్డ డివిజనల్ జేడిఏ రమణయ్య తెలిపారు. బుధవారం స్థానిక పశువైద్యశాలలో ఏర్పాటుచేసిన మైక్రోసాఫ్ట్ మిషన్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎంఎస్‌అన్సర్ బాషా ప్రారంభించారు. అదేవిధంగా పశువులకు వివిధ వ్యాధులకు చెందిన మందులను పంపిణి చేశారు. ఈసందర బ్ంగా జేడిఏ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 31 తేది వరకు ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈశిబిరాల్లో పశువులకు కృత్రికగర్భాధారణతో పాటు పశువులకు, గొర్రెలకు వివిధ రకాల ఆరోగ్యసమస్యలపై పాడిపశు రైతులకు అవగాహన కల్పించి మందులను పంపిణి చేశారు. డివిజన్‌పరిధిలో 180 పశువైద్యశిబిరాలునిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 160 శిబిరాలు నిర్వహించామన్నారు. ప్రతిగ్రామంలో పశుగణన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమాన్ని ఫిబ్రవరి ఆఖరుకల్లా పూర్తిచేస్తామన్నారు. ప్రత్యేకంగా పశువుల్లో వచ్చే గర్భకోశవ్యాధులు, గొర్రెలకు ఫోక్సో టీకాలు అందించడం జరిగిందన్నారు. ఉపాధిహామి పథకం ద్వారా పశుగ్రాసం కొరకు రైతులు అప్లయి చేసుకోవాలని ఇందులో ప్రతిరైతుకు అర్ధఎకరా వరకు వస్తుందని రూ.33 వేలు పశుగ్రాసం కొరకు అందిస్తారని ఇందులో రూ.15 కూలీలకు, రూ.18 వేలు మెటీరియల్ కొరకు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటిడివిజన్ పరిధిలో 145 ఎకరాలు పశుగ్రాసానికి అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ టార్గెట్ 432 ఎకరాలు అన్నారు. చాగలమర్రి మండలంలో 36 ఎకరాలకు గాను 24 ఎకరాలు అందించామన్నారు. కృత్రిమ గర్భాధారణ చేయించుకున్న రైతులకు ఒక్కో ఇంజెక్షన్ రూ.1350లు కాగ రైతులకు రూ.500లకు అందిస్తున్నారని రూ.850లు ప్రభుత్వ సబ్సిడి ఉంటుందన్నారు. మొదటి విడతగా 300 మినీ గోకులాలు మంజూరు అయ్యాయని వాటిలో 153 పూర్తి అయ్యాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఒక్కొక్క షెడ్డుకు రూ.2.30 లక్షలు అందిస్తుండగా అందులో రైతు వాట రూ.23 వేలు, మిగతాది సబ్సిడి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఏడిఏ వరప్రసాద్, పశువైదా ్యధికారులు సాయిబాబా, దీపా కుమారి, టిడిపి నాయకులు కొలిమి వుశేన్‌వలి, కొలిమి షరిఫ్, జట్టి నాగరాజు, మౌలాలి, హనీఫ్, జల్సా గౌస్, గఫార్, జిలేబి షరిఫ్, పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**ఆదోని,జనవరి 29,ప్రభాతవార్త:** పట్టణంలోని గోకర్‌జెండా వీధిలో మొన్న జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమైన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై స్పందించిన టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె కృష్ణమ్మ ఆదేశాల మేరకు బుధవారం నాయకులు బాధిత కుటుంబాలకు ధైర్యం నింపి ఒక్కొక్క కుటుంబానికి 25కేజీల బియ్యం ప్యాకెట్,నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందచేశారు. టిడిపి పార్టీ బాధితులకు ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎంపిపి మురళీ, కపటి మహదేవ,నాగనాథనహల్లి రవి,అల్తాఫ్,రాఘవరెడ్డి, భరత్,వీరేష్, చిన్న చిట్టి,విజయ్, కాసీం, బాలులు అన్నారు.

# ఇంటి స్థలాలు,రేషన్ కార్డులు ఇవ్వాలని ధర్నా

**నందికొట్కూరు,జనవరి 29:** పట్టణంలోని బి.ఆర్.ఆర్.నగర్‌లో గత 15 ఏళ్ళుగా గుడిసెలు వేసుకొని ఎలాంటి సదుపాయాలు లేకుండా జీవిస్తున్నారని వెంటనే వారికి పట్టాలు, కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ఎంసిపిఐయు కర్నూలు ఉమ్మడి జిల్లా కన్వీనర్ లాజరస్, డివిజన్ నాయకులు లింగాల శ్రీనువాసులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి డిప్యూటి తహాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని, అలాగే పట్టణంలో జరుగుతున్న అక్రమ వెంచర్ల రియల్ ఎస్టేట్ దందాను అరకట్టాలని, అక్రమణలకు గురిఇ అయిన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, మద్రిస్వామి, గౌస్యాభి, మల్లయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**తుగ్గలి,జనవరి 29,ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపిడిఓ విశ్వమోహన్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు మస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భం గా ఎంపిడిఓ మాట్లాడుతూ ఉపాధి కూలీలు విధిగా పనిముట్లు తెచ్చుకోవాలన్నారు. గ్రామాల్లో జరిగే ఉపాధి పనులు ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉండాలన్నారు. పనిలో పారదర్శకత,నాణ్యత ఉండాలని సూచించారు. ప్రతి పనిని లెక్కల ప్రకారం కొలతలు వేయాలని అన్నారు. కూలీల హాజరులో అవకతవకలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ హేమసుందర్,ఫీల్డ్ అసిస్టెంట్ బాలు,సీనియర్ మేటీ భీముడుతో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా నోబుల్‌టీచర్స్‌అసోసియేషన్ క్యాలెండరును ఆవిష్కరించిన ఎంఈఓ



**పగిడ్యాల, జనవరి 29,ప్రభాతవార్త :** పగిడ్యాల మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం మండల విద్యా శాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండరును అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ యర్రం మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తయారు చేయించిన జనవరి 2025 సంవత్సరం క్యాలెండరు ఆకర్షనాత్మకంగా టీచర్స్‌కు ఉపయోగపడే సమాచారం అందులో పొందపరచడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.కృష్ణ, పగిడ్యాల మండలం అధ్యక్షత,కార్యదర్శులు తోకల పీతాంబరెడ్డి, మోహన్‌దాసు, సిఆర్‌పి మధునాయుడు, రామకృష్ణ, ప్రత్యేక పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి మండల కోకన్వినర్‌గా లక్ష్మన్న

**హొళగుంద,జనవరి 29,ప్రభాతవార్త:** హొళగుంద మండల వైఎస్సార్‌సిపి కాంగ్రెస్ పార్టీ కోకన్వినర్‌గా ముద్దటమాగి గ్రామానికి చెందిన లక్ష్మన్న, నియామకమైనట్లు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైసిపి పార్టీ మండల కోకన్వినర్‌గా నియమించినందుకు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,మండల కన్వినర్ షఫీవుల్లాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు వైసిపి పార్టీలో గుర్తింపు లభిస్తుందన్నారు. తనపై నమ్మకం ఉంచి మండల కోకన్వినర్‌గా నియమించినందుకు పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని తెలిపారు.

# ఎస్సీకాలనీలో అగ్నిప్రమాదం

**చాగలమర్రి, జనవరి 29, ప్రభాతవార్తః** స్థానిక పట్టణంలోని న్యూ ఎస్సీకాలనీలో బుధవారం అగ్నిప్రమాదం జరిగి కాలనీకి చెందిన మద్దూరు అంకాలమ్మ కొట్టానికి ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో ప్రమాదం సంభవించింది. ఇంట్లో ఏవరు లేని సమయంలో ఈప్రమాదంలో జరగడంతో వస్తువులన్ని పూర్తిగా కాలిబూడిదయ్యాయి. విద్యుత్ అధికారులు వచ్చి కరెంట్ కనెక్షన్ తొలిగించిన కూడ ఫలితం లేకుండా పోయింది. అంకాలమ్మ కుటుంబ సభ్యులు కూలీకి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇండ్లు అందులోని వస్తువులు కాలిపోవడంతో సుమారు లక్షరూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# శ్రీసంకల్ప పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

-ముఖ్య అతిథిగా హాజరయిన పాఠశాల చైర్మన్ సుధాకర్



**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్తః** శ్రీసంకల్ప ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు మాత్‌ఫ్యుషన్ చక్కటి ప్రదర్శనను కనబరిచారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సంజీవనగర్‌లో ఉన్న శ్రీ సంకల్పపాఠశాల విద్యార్థులు చక్కటి ప్రదర్శన పటిమలతో పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్, తిమ్మాపురం హెచ్‌ఎం, సీనియర్ మాధ్య ఉపాధ్యాయులు పీర్ బాషాలు హాజరయ్యారు. వివిధ వినూత్న ఆటలతో కూడిన గణితంకు సంబంధించి పలు ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇందులో డైస్ గేమ్స్, ఫైండింగ్ నంబర్, మెమోరి గేమ్స్, కనెక్టివ్ గేమ్స్, ట్రీగానమెట్రీ, అల్‌జీబ్రా, జామెం ట్రీ, ఎడిషన్ సంబంధించి పలు వర్కింగ్ మోడల్స్ ప్రదర్శనలు చేశారు. ఆ పాఠశాల చైర్మన్ సుధాకర్ విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను పరిశీలించి ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ మానవ నిత్యజీవితంలో గణితం ప్రముఖ పాత్ర పోషిస్తుందని మనిషి రోజువారి జీవితం గణితంతోనే ప్రారంభం అవుతందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూసారా ఆధారిత ఎరువులు వాడడంతో అధికదిగుబడులు



**వెలుగోడు, జనవరి 29, ప్రభాతవార్తః** రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని ఏవో పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని బోయరేవుల గ్రామంలో పప్పుశనగ పంట సాగును ఆయన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార అధారిత ఎరువులు వాడడం వల్ల ఎకరాలకు 7 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. భూసార పరీక్షల అధారంగా ఎరువులు ఎంచుకోవడం వల్ల రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చని దాని ద్వారా సాగుఖర్చు తగ్గి రైతులకు లాభం చేకూరుతుందన్నారు. దీనిద్వారా ఎకరాకు పప్పుశనగ 6 నుంచి 7 క్వింటాళ్ళ దిగుబడి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్‌కుమార్‌రెడ్డి, విఏఏ అర్ఫాత్, ఇన్సురెన్స్ ఏజెంట్ ఖలీల్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# విబిఆర్‌లో 5లక్షల చేప పిల్లలు విడుదల



**వెలుగోడు, జనవరి 29, ప్రభాతవార్తః** వెలుగోడు తెలుగంగ జలాశయంలో బుధవారం ప్రధాన మంత్రి మత ్స్య సంపద యోజన పథకం కింద 5 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. కార్యక్రమానికి తెదేపా మండల అధ్యక్షులు అన్నారపు శేషిరెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ 40 శాతం సబ్సిడీతో చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. అనంతరం అన్నారపు శేషిరెడ్డి మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం మత ్స్యకారుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెటి ్ట వారి అభ్యున్నతి ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెలుగోడు మాజీ సర ్పంచ్ అబ్దుల్ కలాం, రఘుస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కరిముల్లా, ఖాజావుశేన్, మత్స్యకారులు నాగరాజు, మత్స్యఅభివృద్ధి అధికారి పామన్న, భరత్‌లాల్ నాయక్, జిల్లా మత్స్యసహాకార సంఘం అధ్యక్షులు నవీన్‌కుమార్,మత్స్యసహాయకులు ఉదయ్, చంద్రమోహన్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థినులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

:-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు



**చిలకలడోణ(మంత్రాలయం),జనవరి29,ప్రభాతవార్త:** విధ్యార్థి నులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు (ఎస్‌ఎస్‌ఏ) శ్రీనివాసులు అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలను తనిఖీ చేశారు.10వ తరగతి, ఇంటర్ విధ్యార్థినిలతో ప్రత్యేకంగా మాట్లాడారు.విద్యకు ఉన్న ప్రాముఖ్యతను విధ్యార్థినులకు వివరించారు. అదేవిధంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే తమదృష్టికి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం తరుపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిని ్సపల్ శాంతి సిబ్బంది భ్రమరాంభిక, రామకృష్ణవేణి,అనసూయ,స్వప్న,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ షెడ్డును పరిశీలించిన డిపిఓ

**గోనెగండ్ల,జనవరి 29,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో స్థానిక స్వచ్ఛభారత్ షెడ్డును జిల్లా డిపిఓ జి భాస్కర్,ఆదోని డిఎల్‌పిఓ నూర్జహాన్,ఈఓపిఆర్‌డి అనంతసేనా,సర్పంచ్ పూజారి హైమావతి,వార్డు సభ్యులు అక్బర్‌వలిలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా డిపిఓ జి భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించి చెత్తను డంపింగ్‌యార్డు వద్ద వేయాలని సూచించారు. అలాగే చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేసి సంపదను సృష్టించాలని కోరారు. అనంతరం గోనెగండ్ల షెడ్డును చూసిన జిల్లా డిపిఓ భాస్కర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదరి ్శ సతీష్ కుమార్,అనిల్,మెకానిక్ మలాంగ్,సుభాన్ తదితరులున్నారు.

# ఇందిరానగర్‌లో విద్యుత్ సమస్య పరిష్కారం



**ఆదోని,జనవరి 29,ప్రభాతవార్త:** పట్టణంలోని ఇం దిరా నగర్‌లోని ఇందిరానగర్ ఎక్స్టెన్షన్ ఏరియా నందు బుధవారం నూతన 100కెవి ట్రాన్స్ ఫార్మర్‌ను ఏడి పురుషోత్తం,ఏఈ నాగభూ షణంలు ప్రారంభించి కాలనీవాసుల విద్యుత్ సమస్యను పరిష్కరించారు. లో ఓల్టేజ్ విద్యుత్ సమస్య ఉందని ఇందిరానగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ టిడిపి ఇంచార్ జ గుడిసె ఆది కృష్ణమ్మల దృష్టికి తీసుకెళ్లగా వారు విద్యుత్ అధికారులు ఏడి పురుషోత్తం, డి1 ఏఈ నాగభూషణంలకు తెలపడంతో వెంటనే స్పందించిన అధికారులు 100కెవి నూతనంగా ట్రాన్స్‌ఫారంను,ఫోల్స్‌ను మంజూరు చేసి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకుడు వడ్డేమాన్ గోపాల్ మాట్లాడుతూ మా సమస్యను పరిష్కరించడానికి సహకరించిన ఎమ్మెల్యే పార్థసారథి,టిడిపి మాజీ ఇంచార్ జ గుడిసె ఆది కృష్ణమ్మలకు మా కాలనీవాసుల తరుపున కృతజ్ఞతలు తెలియజే స్తున్నామన్నారు. అనంతరం ఏడి పురుషోత్తం,ఏఈ నాగభూషణం, లైన్‌ఇన్‌స్పెక్టర్ వీరరాజులను శాలువా, పూలమాలతో సన్మానించారు. అలాగే సిబ్బంది జెఎల్‌ఎం ఈశ్వర్‌నాయక్, నిజాముద్దీన్, సురేష్‌బాబు, కాంట్రాక్ట్ రంగస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డేమాన్ గోపాల్,లాలు యాదవ్, శాంతమూర్తి, బోయ ఉరుకుందు, మండగిరి మురళి,దేవేంద్ర, రామకృష్ణ, అసిన్, నాగేంద్ర, బోయ వెంకటేష్,ఆనంద్‌శెట్టి,వడ్డె రమేష్, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# భారీగా బెల్లం ఊట ధ్వంసం



**నందికొట్కూరు,జనవరి 29,ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి భారీగా బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లుగా ఎక్సైజ్ శాఖ ఎస్సై జఫరుల్లా తెలిపారు. బుధవారం రాబడిన సమాచారం మేరకు మండల పరిధిలోని కోళ్ళబావాపురం గ్రామానికి దక్షిణ దిశగా ఉన్న అటవి ప్రాంతంలో దాడులు చేసి నాటుసారా తయారికి సిద్దం చేసిఇన 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లుగా ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ సిబ్బంది శంకర్‌నాయక్, సుధీర్‌కుమార్, శివన్న, మధుప్రసాద్, రమిజాభీ పాల్గొన్నారు.

# కల్లు గీత కులస్తులకు ll మద్యం షాపులు మంజూరు- ఎక్సైజ్ అదనపు సూపడెంటు



**నంద్యాల, జనవరి 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కులస్తులకు నంద్యాల జిల్లాలో 11 మద్యంషాపులను కేటాయించిందని నంద్యాల జిల్లా ఎక్సైజ్ అదనపు సూపడెంట్ వి.రాముడు చెప్పారు. బుదవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన విదముగా కళ్లు గీత కార్మికులకు10శాతము రిజర్వేషన్‌లు మద్యం షాపుల్లో కల్పిస్తామని చెప్పిన విదముగా వాటిని ఈడిగ కులస్తులకు కేటాయించిందన్నారు. అందులో బాగంగా నంద్యాల జిల్లాలో11 షాపులు కేటాయిందన్నారు. అందులో నంద్యాలకు1, నందికోట్కూరు1 జూపాడుబంగ్లాకు1 పగిడ్యాలకు1 అళ్లగడ్డకుఉ1 డోన్‌కు 2 ఉయ్యాలవాడకు1 అత్మకూరుకు1 కొత్తపల్లెకు 1 పాములుపాడు 1 షాపులను కేటాయిం చిందన్నారు. అందలో ఈడిగకులస్తులకు నంద్యాల, నందికోట్కూరు, జుపాడుబంగ్లా, డోన్‌లో 2 ఉయ్యాలవాడలో 1 కేటాయించిందన్నారు. గౌడ కులస్తులకు1 షాపు,పగిడ్యాలలో అలాగే గౌడ్సుకు అళ్లగడ్డ అత్మకూరు కొత్తపల్లె షాపులు కేటాయించిందన్నారు. మున్సు పాల్టిలో 2024-25 పాలసీ ఫీజు రూ 2166607 చెల్లించాలన్నారు. 2025-26గానురూ 357500 చెల్లించాలని మిగతా అంటే 2024-25 రూ 1833334 ప్రకారము 10శాతముగా 25-26కు 30లక్ష25వేల ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఫిబ్రవరి 5వ తేది సాయంత్ర 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడము జరుగుతుందని చెప్పారు.6వ తేదిన పరిశీలన, 7న టెండరు వేసిన వారికి లక్కి డ్రాలో షాపు వచ్చినవారిక కేటాయించడము జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫీజు పాత పద్దతి ప్రకారము ఉంటుందని చెప్పారు. అయితే దరఖాస్తుదారులు నంద్యాల జిల్లాకు చెందిన వారై ఉండాలని చెప్పారు. అలాగే సబ్ క్యాస్టు స్థానిక తహశీలుదారు చేత సర్టిఫికెట్లు పొందాలని వాటిని దరఖాస్తుకు జతపరచాలని చెప్పారు. అందులో ఏదైన తేడా వచ్చిన లైసన్సు రద్దు చేయడమే కాకుండా కఠిన చర్యలు తప్పవని చెప్పారు. ఈకార్యక్రమంలో సిఐ మహమ్మద్ టర్కి భాష, యస్‌లై సందీస్‌లు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులకు సన్మానం



**కౌతాళం, జనవరి29, ప్రభాతవార్త;** ఉత్తమ సేవలందించిన మండల అధికారులకు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ అధికారిగా తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ సుబ్బరాజులు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ మేరకు బుధవారం వారిని బీజేపీ, జనసేన మండల నాయకులు ఘనంగా పూలమాలలు,శాలువాలు వేసి సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఇలాంటి ప్రశంసలు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ మండల నాయకులు రామాంజనేయులు,నభి, రాంబాబు,మల్లికార్జున,దేవదాసు, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మందాకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం

- మందాకృష్ణ సేవలు మరువలేనివి



**కౌతాళం, జనవరి29, ప్రభాతవార్త;** ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డుకు మందాకృష్ణ మాదిగ ఎంపిక కావడం పట్ల ఎమ్మార్పీఎస్ అండ్ ఎంఎస్‌పీ నాయకులు హర ్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కౌతాళంలోని మండల ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో బుధవారం ఎమ్మార్పీఎస్ కౌతాళం మండలాధ్యక్షులు గుడికంబాలి ఆనంద్ మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు కోసిగి దుర్గప్ప మాదిగ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల ప్రజా ఉద్యమాలు, అలుపెరుగని పోరాటాలను కేంద్రం గుర్తించి మందాకృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆయన హయాంలో ప్రభుత్వంపై పోరాడి ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ముందుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు కోసిగి దుర్గప్ప మాదిగ, మాజీ మండలాధ్యక్షులు రాజబాబు, కోసిగి మండలాధ్యక్షులు సామెల్, కౌతాళం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమంతు, నరసింహులు, జీవన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి29,ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వా మివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి,దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ది జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,పలురకాల ఫలోదకాలతోనూ,గంధోదకం,భస్మోదకం, పుష్పోదకం,బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్



**నంద్యాల, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధిః** జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి అల్ఫోన్సా, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిజిహెచ్ సూపరింటెంట్, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 1957 పాఠశాలలు, 49 కళాశాలలు, 196 ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని... గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 800 మెడికల్ దుకాణాలున్నాయని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మల్బరీ, బంతిపూల చెట్లు, మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శైవ క్షేత్రాలలో సాధువులు, స్వాములు మాదకద్రవ్యాలు వినియోగించే అవకాశం ఉందని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 9.63 లక్షల హెక్టార్ల భూముల్లో 3.60 లక్షల హెక్టార్లలో దాదాపు 33 శాతం అటవీ భూములతో పాటు నాగర్ కర్నూల్, గద్వాల, ప్రకాశం, కడప, కర్నూల్, అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో ఉన్నాయని ఆయా ప్రాంతాల నుండి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు నిఘా ఉంచాలన్నారు. అలాగే జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ హాస్టళ్ల నిఘా పెట్టాలని సంబంధిత సంక్షేమ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపరింటెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాధ్, నాగజ్యోతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 10లక్షల కోట్లు అప్పు

- ఏడాదికి 71వేల కోట్లు అసలు వడ్డీచెల్లింపు -మంత్రి
- జగన్‌రెడ్డి చేసిన విలాసాల మొత్తం అప్పులు రూ 19871.35కోట్లు



**నంద్యాల, జనవరి 29,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలో నడిచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ దాన్యం బకాయిలు ఫీజు రీయంబర్సు మెంటు లాంటి జగన్ ప్రభుత్వం బకాయలు రూ 22వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని న్యాయ శాఖ మంత్రి యన్‌యండి పరూక్ అన్నారు. ఈసందర్భముగా బుదవారము తెలుగు దేశం పార్టి కార్యాయలంనుండి ఒక ప్రకటన విడుదల చేశారు. అంధ్ర రాష్ట్రానికి అప్పుసలు కూడా పట్టని స్తితి ఏర్పడిందన్నారు. ఏడాదికి రూ 71వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించాలని ఇవి చంద్రబాబునాయడు ప్రభుత్వానికి గుదిపండగా మారిందన్నారు. డిగ్రీ ఫీజు రీయంబర్సు మెంటు బకాయిలు 2832 ఫీజు రీయంబర్సు రూ 450కోట్లు చిక్కిలు కోడిగుడ్లురూ 256కోట్లు వసతి దీవెన రూ 989కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలు రూ 1800కోట్లు దాన్యం బకాయిలు రూ 20000కోట్లు ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ 19000కోట్లు గృహనిర్మాణ బకాయిలురూ 7800కోట్లు ఉపాది హామీ బకాయిలు రూ 2100కోట్లుఇలా మొత్తంజగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ 1.40లక్షల కోట్లు ఉన్నాయన్నారు. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వం అదాయం పెంచే ఏ సాగునీటి ప్రాజెక్టులు అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు జల్సాలకు ఖర్చ చేసి తినేశారని మండిపడ్డారు. 5ఏళ్లలో అదికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి రూ 8లఓల కోట్లు ప్రజాదనాన్ని కొల్లగొట్టారని భూకేటాయింపులు గనుల తవ్వకాలు సోలార్కు అనుమతులు ప్రతీ దాంట్లోఅక్రీత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు. అంధ్ర ప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన మహాధనుడు జగన్‌రెడ్డి అన్నారు. టిడిపి బాండ్లు స్మార్ట్ మీటర్ల కొనుగోలు చివరకు రేషన్ బియ్యంలో కూడా చేతివాటము చూపాకరని చివరకు చిన్నారుల పోషుడు పెట్టే చిక్కిలు కోడాగ్రుడ్లు వంటాఇ వాటిల్లో కూగా పెద్ద ఎఓత్తు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని మంత్రి ఫరూక్ వివరించారు.

# నూతన గృహాల ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

**– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్**



**మంత్రాలయం, జనవరి 29,ప్రభాతవార్త:** ఫిబ్రవరి 1వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన గృహాల ప్రారంభోత ్సవాలకు అధికారులు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎస్ఎస్ఏ) శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం మంమంత్రాలయంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శోభారాణి, హౌసింగ్ డిఈ లాల్‌కృష్ణయ్య తో ప్రత్యేకంగా మాట్లాడారు. మండలంలో ఎన్ని గృహనిర్మాణాలు పూర్తయ్యాయి, వాటికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. మండల పరిధిలోని ఖగ్గల్లు గ్రామంలో నిరి ్మంచిన గృహాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మండలస్థాయి అధికారులు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆయన సూచించారు.

# ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయొద్దు

**– నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, జనవరి 29, ప్రభాతవార్తః** నగరంలో ఖాళీగా ఉన్న స్థలాల్లో వ్యర్థాలు వేయొద్దని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ప్రజలను కోరారు. బుధవారం కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల బజారు వెనుక ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అక్కడ అనేక వ్యర్థాలు ఉండడంతో వెంటనే వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయాలని కమిషనర్ అదేశించారు. అనంతరం అన్నక్యాంటీన్‌ను సందర్శించి ఆహార నాణ్యత, పరిసరాలు పరిశుభ్రతపై ఆరాతీశారు. అదేవిధంగా ధర్మపేట, పాత ఎస్బీఐ బ్యాంకు కూడలి, కోట్ల కూడలి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా. విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ మనోహర్‌రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు మునిస్వామి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వమతాలకు భగవంతుడు ఒక్కడే

**– మైనార్టీ ప్రభుత్వ సలహాదారు షరీఫ్**



**వగరూరు(మంత్రాలయం), జనవరి 29, ప్రభాతవార్త:** సృష్టిలో ఉన్న సర్వమతాలకు భగవంతుడు ఒక్కడే అని రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహదారు మహ్మద్ షరీఫ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దస్తగిరిస్వామి ముఖద్వారం ప్రారంభానికి ముఖ్య అథితిగా హాజరయ్యారు. ముందుగా టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డితో పాటు వీరికి గ్రామ టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కత్తిరించి ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వగరూరు గ్రామంలో కులమతాలకతీతంగా జీవించడం చాలా మంచిదన్నారు. హిందు, ముస్లిం సోదరులు ఎప్పటికీ అన్నదము ్మల్లా కలిసి ఉండాలని కోరారు. సమాజంలోని మానవులకు సహాయం చేయలేనప్పుడు ఎన్ని నమాజ్‌లు చేసినా వ్యర్థమే అన్నారు. .ఈ కార్యక్రమంలో నరవ రమాకాంత్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్, అమర్‌నాథ్‌రెడ్డి, పవన్, రిటైర్డ్ ఐజి మహ్మద్ ఇక్బాల్, సయ్యద్ షాబిర్ భాషాఖాద్రి, షాకిర్‌ఖాద్రి, తల్హాఖాద్రి, ఖాన్‌అబ్దుల్, సిఐ రామాంజులు, ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 1600ల లీటర్ల బెల్లం ఊట ద్వంశం

**: ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో దాడులు**



**ఆత్మకూరు, జనవరి29, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలోని నాగులూటి చెంచు గూడెం సమీపంలో అడవిలో నాటుసారా తయారి కోసం సిద్ధంగా ఉంచిన 1600ల లీటర బెల్లం ఊటను ద్వంశం చేయడం జరిగిందని ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిషోర్‌కుమార్ బుదవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ రవికుమార్ ఆదేశాలు, ఏసిఎన్‌ఫోర్సు మెంట్ కర్నూలు సబ్ ఇన్‌స్పెక్టర్ వారి ఆద్వర్యంలో నాటుసారా స్థావరాలపై దాడులు చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అక్రమ నాటుసారా తయారికి బట్టీలు సారా అమ్మకాలకు పాల్పడితే వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నాటుసారా నిరూ ్మలన రహితంగా తీర్చిదిద్దడమే ఎక్సైజ్‌శాఖ ఆశయమని వివరించారు. ఈ దాడులో ఆత్మకూరు ఎక్సైజ్ సిబ్బంది, ఎన్‌ఫోర్సు మెంట్ సిబ్బంది, పాల్గోన్నారు.

# గడిచిన ఐదేళ్లల్లో రాష్ట్రంలో వైసీపీ అండ్ కో ఆర్థిక విధ్వంసం సృష్టించారు

**- రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



**బనగానపల్లెరూరల్, జనవరి29, ప్రభాతవార్త:** గడిచిన ఐదేళ్లపాటు వైకాపా అసమర్ధ, అవినీతి, అరాచక పాలనతో జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అప్పులు, ఆయన ఆర్థిక విధానాలు నేడు రా ష్ట్రానికి పెను శాపంగా మారాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడులేని విధంగా నేడు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర ఒక జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన ఐదేళ్లల్లో వైకాపా నేతలు రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారని ఆయన ధ్వజమెత్తారు. అలాగే వారు అధికారాన్ని అడ్డంపెట్టుకుని జగన్ అండ్ కో రూ. 8లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. అక్రమ భూ దందా, గనుల తవ్వకాలు, ఇసుక అక్రమ రవాణా, సోలార్ అనుమతులు ఇలా దొరికిన ప్రతి చోట జగన్ అనుయయులు ప్రభుత్వాన్ని దోచుకుతిన్నారు. దీనికి తోడు జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ప్రచార యవతో వైకాపా కరపత్రిక సాక్షి, నీలి మీడియాకు రూ. 1600కోట్ల ప్రజా ధనం అప్పనంగా పంచిపెట్టారన్నారు. ఇలా మొత్తంగా రూ. 10లక్షల కోట్లకు పైగా అప్పుల భారాన్ని ప్రజల పై వేసి నేడు ఇంటికి పోయారన్నారు. దీంతో నేడు ఏ పాపం ఎరుగని భావితరాల పై ఆ భారం పడుతుందన్నారు. అదే విధంగా గడిచిన ఏడు నెలలుగా ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాలకు గత ప్రభుత్వంలో దుర్మార్గంగా చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిన బిల్లులు రూ. 22వేల కోట్లు నేడు మా కూటమి ప్రభుత్వం చెల్లించిందన్న విషయం వైకాపా నేతలు గుర్తుంచుకోవాలన్నారు. ఇలా జగన్‌మోహన్‌రెడి ్డ అధికారం వదిలిపోతూ ప్రభుత్వంలో పెట్టిన బకాయిల విలువ రూ. 1.40లక్షల కోట్లు గతంలో ఈ స్థాయిలో అప్పులు వారసత్వంగా ఇచ్చిన ఇంకొక ప్రభుత్వం లేదనడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అప్పులకు నేడు కూటమి ప్రభుత్వం ప్రజల ముందు బలి పశువులా మారిందని, ఏడాదికి రూ. 71వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి న దుస్థితి కూటమి ప్రభుత్వానికి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ రూ. 3లక్షల కోట్లు కూడా లేదని, కాని జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అప్పుల కారణంగా ఏడాదికి వడ్డీలు, అసలు కలిపి రూ. 70వేల కోట్లు కట్టాల్సి న దుస్థితి తీసుకువచ్చారంటే రాష్ట్రంలో ఎంత ఆర్థిక విధ్వంసం సృష్టించారో ప్రజలు గుర్తించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, విధి విధానాలు సరిదిద్దుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నమన్నారు. దావోస్ పర ్యటన ద్వారా సాధించిన ఫలాలు అతి త్వరలో రాష్ట్రంలో కనపడుతున్నాయని మంత్రి అశాభావం వ్యక్తం చేశారు. అలాగే సూపర్‌సిక్స్‌లో భాగంగా ఇప్పటికే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు రూ. 4వేలకు పెంపు, డీఎస్సీ ప్రకటన చేశామన్నారు. అతి త్వరలోనే మిగిలిన హామీలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుందని ఇప్పటికే పోలవరానికి నిధులు, అమరావతి, స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజి ఇలా మొత్తం రూ. 3లక్షల కోట్ల పెట్టుబడులు ఏడు నెలల వ్యవధిలోనే ముఖ ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సాధించడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

# ప్రజలను మోసం చేయడం.. చంద్రబాబు నైజం

**- హామీల అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారు - మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**




**బనగానపల్లె, జనవరి29, ప్రభాతవార్త:** ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజమని, ప్రజలను నమ్మించి మోసం చేయడంలో ఆయనది అందవేసిన చేయి అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే ్య కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు అమరావతి రాజధానిని నిర్మించాలని, వైజాగ్ స్టీల్ కాపాడాలని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని అంటూ హామీలు అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు అనుభవం ఉందని ఆ అనుభవంతో రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని, రాష్ట్రాన్ని కాపాడడం నాతో తప్ప మరెవ్వరితో సాధ్యంకాదన్న రీతిలో ఎన్నికల ముందు ప్రజలను నమ్ ్మంచారని ఇప్పుడు హామీలు అమలుచేయలేనని చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. సూపర్‌సిక్స్ పథకాలు తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ. 15వేలు ఇస్తామని చెప్పారని, రైతులకు పెట్టుబడి సాయంగా కింద రూ. 20వేలు చెప్పి నేటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, కాని నేడు ఒక్క ఉద్యోగ నియామకం చేపట్టలేదని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద రూ. 3వేలు ఇస్తామని చెప్పి ప్రజలను నట్టేట ముంచారన్నారు. అలాగే 18ఏళ్ల నిండిన ఆడపిల్లలకు రూ. 1500లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలతో ఉదరగొట్టి ప్రజలను మభ్యపెట్టార న్నారు. అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడవకు ముందే పథకాలను అమలు చేయలేనని చంద్రబాబు నాయుడు తన నిజస్వరూపాన్ని బయటపెట్టారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించలేదని, వరికి గిట్టుబాటు ధర కల్పించలేద న్నారు. గతంలో జగన్ ప్రభుత్వ హయాంలో రైతులు వరిని రూ. 2600లకు అమ్ముకునే పరిస్థితి ఉండేదని కాని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అలాగే ఇసుక, మద్యం, మైనింగ్ లీజులు లేకపోయిన, ఎటువంటి రాయల్టీలు చెల్లించకుండా టీడీపీ వారు ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, అత్తార్ జాహీద్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా ఊట ద్వంసం



**ప్యాపిలి జనవరి29ప్రభాతవార్త:** మండల పరిధిలోని అలేబాద్ తాండ అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించినట్లు రాచర్ల ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి సారా తయారీకి ఉపయోగించే వెయ్యి లీటర్ల సారా ఊటను ద్వంసం చేశామని పేర్కొన్నారు. సారా తయారు, విక్రయాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో సారా విక్రయాలు, అక్రమ మద్యం అమ్మకాలు, పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాల సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలుసహకరించాలని కోరారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డుపై వాహనం నడిపేవారు జాగ్రత్తలు పాటించాలి

**– డీయస్పీ హేమలత**

**ఆదోనిటౌన్, జనవరి29, ప్రభాతవార్త;** రోడ్లపై వాహనాలు నడిపేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని, రోడ్డుపై వాహనం నడిపేవారు ఇంటి వద్ద మన కుటుంబం ఎదురు చూస్తుంటారని, వారిని గుర్తు పెట్టుకుని వాహనాలను నడపాలని ఆదోని డీయస్పీ ఎం. హేమలత పేర్కొన్నారు. బుధవారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాంగా డీయస్పీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ప్రధాన రహదారిలో డీయస్పీతో పాటు సీఐలు గంటా సుబ్బారావు, సూర్యమోహన్‌రావు, రామలింగమయ్య, నల్లప్ప, ఎస్ఐలు నాగేంద్ర, మహేష్‌కుమార్, పోలీసు సిబ్బంది, హోంగార్డులు రోడ్డుపై బైకు ర్యాలీ నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా బైకు ర్యాలీని డీయస్పీ హేమలత ప్రారంభించారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి కోట్ల కూడలి మీదుగా పాత బస్టాండు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎమ్మిగనూరు సర్కిల్ మీదుగా ఆర్ట ్స కళశాల, ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నుంచి ఆస్పరి బైపాస్‌రోడ్డు, ఆర్టీసీ బస్టాండు మీదుగా టూటౌన్ పోలీస్‌స్టేషన్ వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటికంటే విలువైనది ప్రాణమని చెప్పారు. రోడ్డు ప్రమాదంలో యువకులు ఎక్కువగా ప్రాణలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. ప్రాణాలను కాపాడుకోవడానికి తప్పనిసరిగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టును ధరించాలన్నారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటూ వాహనాన్ని నడపరాదన్నారు. అతివేగం ప్రాణానికి ముప్పు అని, అతిగా ప్యాసింజర్‌లను ఎక్కించుకోవడం, బైకులకు సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలను నడపరాదన్నారు. విద్యార్థి ఎవరైనా బైకుపై వస్తే పాఠశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులను పిలిపించి అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలను ఇప్పించరాదన్నారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లైసెన్సు ఉంటేనే వాహనం నడపాలన్నారు. లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.



# జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళ

**– టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కారెడ్డి**



**కర్నూలు హాస్పిటల్, జనవరి 29, ప్రభాతవార్తః** రాష్ట్రంలో గడిచిన జగన్ ఐదు సంవత ్సరాల కాలంలో ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేసి అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చివేశారని తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు పి తిక్కారెడ్డి వెల్లడించారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టిన తరువాత రూ. 10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి రూ. 71 వేల కోట్లు, అసలు వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం ఆర్థికవ్యవస్థ దివాళ. ఇది చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ఒక గుదిబండలా మారిందని జగన్ తనకున్న ధనదాహంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని కోలుకోలేని దెబ్బతీశారన్నారు. జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత ్వ ధనం దుబారా చేశారన్నారు. సెంటు పట్టాల పేరుతో దోపిడి, రేషన్ బియ ్యంలో దోపిడి, సచివాలయాలకు వైసీపీ రంగులు వేసినందుకు, తొలగించేందుకు రూ. 3 వేల కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ వద్ద సెక్యూరిటి ఖర్చు వెయ్యి కోట్లు సర్వేరాళ్ళపై జగన్ ఫోటోలు వేయించినందుకు చేసిన ఖర్చు 7 వందల కోట్లు, రుషికొండలో విలాసవంతమైన భవన నిర్మాణం, సాక్షిపేపర్‌కు దోచిపెట్టింది ఇలా అనేక వేల కోట్ల రూపాయలు ప్రజాధనం కొల్లగోట్టారని పేర్కొన్నారు. రేషన్ బియ్యంలో చేతివాటం ప్రదర్శించడం, చివరకు చిన్నారులకు పెట్టె చిక్కిలు, కోడిగుడ్లు వంటి వాటిలో కూడ పెద్ద ఎత్తున అవినీతికి అక్రమాలకు పాల్పడ్డారని వివరించారు.

# హామిలను అమలులో.. ప్రజలను దగా చేశారు

**- వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**కర్నూలు అర్బన్, జనవరి 29, ప్రభాతవార్తః** ఇచ్చిన హామిలను అమలుచేయలేమని ముసుగు తీసేసి పథకాలు ఇవ్వలేమని నిస్సిగ్గుగా ప్రకటించి ప్రజలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగా చేశారని నంద్యాల వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన స్వగృహంలో విలేఖరులతో మాట్లాడుతూ సాక్షాత్తు సచివాలయంలోనే ఈప్రకటన చేయడం దారుణమన్నారు. ఎలాంటి సంకోచం, భయం, వణుకు లేకుండా ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే ప్రజలను మోసం చేయగలడన్నారు. ప్రజలకుర అరచెతిలో వైకుంతం చూపించి ఎన్నికల హామిలతో కనికట్టుచేసి మాయమర్మం చేసిన నారాచంద్రబాబు నాయుడు ది గ్రేట్ మోసగాడు అన్నారు. మాజీముఖ ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో చేసిన హెచ్చరికలు మరోసారి రుజువు అయ్యాయన్నారు. మాట ఇచ్చి తప్పిన చంద్రబాబును మాటమీద నిలబడ్డ జగన్‌మోహన్‌రెడ్డిని ఇవాల ప్రజలు గుర్తుకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు కావోస్తుంది దాదాపు 1.19 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చారు మరి ఆ అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారు, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఒక్క ఉద్యోగం కూడ ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలను తీసేసి వాలంటీర్లను, గ్రామ వార్డు సచివాలయాల్లో పోస్టులను కుదించడం దగ్గర నుండి బెవరేజస్ కార్పొరేషన్ ఫైబర్ నెట్‌కార్పొరేషన్ ఏపీఎండిసి, ఫీల్డ్ అసిస్టెంట్‌లు వైద్య ఆరోగ్యశాఖ ఇలా అయా విభాగాలోల లక్షల మంది ఉద్యోగులను తొలగించింది వాస్తవం కాదా అని కాటసాని రాంభూపాల్‌రెడ్డి విమర్శించారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

